సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 26 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

### కాంగ్రెస్‌లో చేరిన జవహర్‌నగర్

# బిఆర్ఎస్ డిప్యూటి మేయర్, కార్పోరేటర్లు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 15 మంది కార్పోరేటర్లు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు కాంగ్రెస్ కండువ కప్పి సాదర ంగా ఆహ్వానించారు. కార్పోరేటర్లు దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, బల్లి రోజాశ్రీనివాస్, అలిగిరి చిత్ర సుబ్రహ్మణ్యం, బింగి లావణ్యసతీష్‌గౌడ్, గంధ్రాతి లక్ష్మి కృష్ణగౌడ్, మారగోని నాగరాణి వెంకటేష్‌గౌడ్, చింతల ప్రెమల శ్రీనివాస్, జమాల్‌పూర్ నవీన్‌కుమార్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు వేణుముదిరాజ్, పానుగంటి బాబు, పల్లపు రవి, బి శివాజీ, కుతాడి సాయికుమార్, మాకారపు రాజ్‌కుమార్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికకాబోతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. మాయమాటలతో నమ్మించి మోసం చేసే మాజీ మంత్రి మల్లారెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని, రానున్న రోజుల్లో జవహర్‌నగర్ కార్పోరేషన్‌లో బీఆర్ఎస్ ఖాళీ కాబోతుందని తెలిపారు. అందరూ కాంగ్రెస్ వైపె చూస్తున్నారని ఆయన పేర్కోన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకే టికెట్లు ఇస్తామని ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి వారికి తెలియజేశారు. కార్యక్రమంలో కార్పోరేషన్ అధ్యక్షలమల్లేపూల శ్రీకాంత్‌యాదవ్, నాయకులు నరిశెట్టి కిరణ్, ఆకుల ప్రభాకర్‌గౌడ్, విష్ణుగౌడ్, అనంతలక్ష్మి , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# హాజ్ యాత్రికులకు శిక్షణ

### పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఓల్డ్ మలక్‌పేట్ వాహెద్‌నగర్‌లోని హైటెక్ గార్డెన్ ఫంక్షన్‌హాల్-ఆల్ ప్యాలెస్ పంక్షన హాల్‌లో ఏర్పాటు చేసిన హజ్ యాత్రికుల మొదటి శిక్షణ శిబిరంను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేనీతోకల్సి లాంఛనంగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే అహ్మద్ బలాల,ప్రిన్సిపల్ సెక్రెటరి ఉమర్ జలీల్,హజ్ యాత్రికులు పాల్గొన్నారు.



### నిరంతరాయ విద్యుత్ సరఫరాకు

# చర్యలు తీసుకుంటాం

- వేసవిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలి - ఎస్ఈ కరుణాకర్ బాబు



4 లో

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### నాగార్జున్నగర్ కాలనీలో సీసీకెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాల కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ నాగార్జున్నగర్ కాలనీ అసోసియేషన్లో దాత మంత్రిలక్ష్మన్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కుషాయిగూడ ఎస్ఐ ఉపేందర్యాదవ్, కాలనీవాసులతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు చాల ముఖ్యమైనవని నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల్లో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కెమెరాల ఏర్పాటుకు ప్రతి కాలనీవాసులు ముందుకు రావాలని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎస్ఐ ఉపేందర్యదవ్లను కాలనీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండినర్సింగ్మదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఆర్ అప్పారావు, డైరెక్టర్ తిరుపతియాదవ్, కాలనీవానులు విజయాభాస్కర్, విష్ణు, సాయిప్రసాద్, సాయికుమార్వైద్, జగన్మోహన్రెడ్డి, రామబ్రహ్మం, లక్ష్మి కాంతయ్య, శ్రీశైలం, నరేండర్రెడ్డి, రవీందర్రెడ్డి, గోపాల్యదవ్, బిఆర్ఎన్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హెల్త్ ఆన్ అస్ మొబైల్ యాప్ లాంచ్

## - ఇంటివద్దకే ఆరోగ్య సేవలందించే వినూత్న యాప్ - ముఖ్య అతిథిగా జన సేనాని పవన్ కళ్యాణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్;ఆధునిక యుగంలో ఆరోగ్య సేవల అందుబాటును మరింత సులభం చేసే కొత్త మొబైల్ యాప్ 'హెల్త్ ఆన్ అస్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25, 2024న నిర్వహించిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్ హోటల్ వేదికగా నిలిచింది. ప్రముఖ తెలుగు చలనచిత్ర నటుడు, జనసేన పార్టీ అధినేత, కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా ఈ చరవాణి యాప్ ను ప్రారంభించారు.'హెల్త్ ఆన్ అస్ సంస్థ చైర్మన్ లింగమనేని రమేశ్, మేనేజింగ్ డైరెక్టర్, డి.జె. భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఫిజియోథెరపీ, నర్సింగ్ సేవలు, వైద్య చికిత్సానంతర సేవలను ఇంటి వద్దకే అందించే ఈ సరికొత్త మొబైల్ యాప్ వల్ల ఎంతో మందికి లాభం చేకూరుతుందనీ, అది ఆరోగ్య సంరక్షణలో ఒక కొత్త యుగం ప్రారంభించనుందనీ తెలిపారు. వాడుకునే వారికి సౌకర్యవంతంగా ఉండడమే కాకుండా ఈ యాప్ ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని పవన్ కళ్యాణ్ అన్నారు. మందుల డెలివరీ నుంచి మొదలుకొని థెరపీ సెషన్‌లు, నర్సింగ్ కేర్ వరకు ఈ మొబైల్ యాప్ సేవలుండడం ఎంతో ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని సృాఎష్టించే దిశగా ఈ యాప్ ఓ చక్కటి ఉద్యమం కాగలదని జనసేనాని ఆశాభావం ప్రకటించారు. 'హెల్త్ ఆన్ అస్ సంస్థ చైర్మన్ లింగమనేని రమేశ్, మేనేజింగ్ డైరెక్టర్ డి.జె. భరత్ రెడ్డి తోపాటు సంస్థ ఉద్యోగులను పవన్ కళ్యాణ్ అభినందించారు.'హెల్త్ ఆన్ అస్ సంస్థ చైర్మన్ లింగమనేని రమేష్ మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించే ఈ యాప్ ఎంతో శ్రమ, లోతైన పరిశోధనల ఫలితమని, ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఓ రక్షణ కవచమని పేర్కొన్నారు. ఈ యాప్ ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో కీలక పాత్ర పోషించనుందని, అందుకే దీనికి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.జె. భరత్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ ఆసుపత్రుల సేవలను మించి ఉన్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను ఇంటివద్దకే అందించడం దీని ప్రత్యేకత అన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి కొణిదెల పవన్ కళ్యాణ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో 'హెల్త్ ఆన్ అస్ సంస్థ ఉద్యోగులు, అన్ని విభాగాల అధిపతులు, యాప్ నిర్మాణ పరిశోధక బృాఎందం, అతిథులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ల బదిలీకి ఉత్తర్వులు జారీ చేసిన సి.సి.ఎల్.ఏ.కమీషనర్ నవీన్ మిట్టల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు మల్టీ జోన్-2 పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్లను గత కొన్ని రోజుల క్రితం చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ బదిలీకి ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీ జోన్-1 పరిధిలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ల వివరాలు ఇలా ఉన్నాయి.....జనగాం జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.కె. మన్‌సూరిని,సూర్యపేట్ జిల్లాకు బదిలీ చేశారు. నల్గొండ జిల్లాలోని దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో డి. ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. సంఘమిత్రను,సూర్యపేట్ జిల్లాకు,నల్గొండ జిల్లా దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న పి. రాధను రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. నల్గొండ జిల్లా ఘట్టుప్పల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న వి. లావణ్యను,వికారాబాద్ జిల్లాలో డి.ఏ.ఓ.గా,నల్గొండ జిల్లా షాలి గౌరారం మండలంలో విధులు నిర్వహిస్తున్న బి. పాల్‌సింగ్‌ను,మేడ్చల్ జిల్లాకు బదిలీ చేశారు. సూర్యాపేట్ జిల్లాలోని చిలుకూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న వి. సరితను,నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ చేశారు. సూర్యాపేట్ జిల్లా చీవేమ్లా మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏ. రంగారావును,సంగారెడ్డి జిల్లాకు, సూర్యాపేట్ జిల్లా మోథి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎన్.టి. ప్రకాష్‌రావును, జనగాం జిల్లాకు బదిలీ అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా బి. పోచంపల్లిలో విధులు నిర్వహిస్తున్న బి. వీరా బాయిని,రంగారెడ్డి జిల్లాకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏ. అండాలును,యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌కు,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అన్వర్ హుస్సేన్‌ను, నల్గొండ జిల్లాకు బదిలీ అయ్యారు. అంబర్‌పేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ ఎం. బిక్షపతిని,సంగారెడ్డి జిల్లాకు,హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎం. నర్సయ్యను,ఇబ్రహీంపట్నం డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఒ.గా బదిలీ అయ్యారు. మేడ్చల్ -మల్కాజీగిరి జిల్లాలోని మల్కాజిగిరి డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఒ.గా విధులు నిర్వహిస్తున్న ఎల్. వేంకటేశ్వర్‌రావును, నల్గొండ జిల్లాకు,రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. కృష్ణను,సంగారెడ్డి జిల్లాకు,రంగారెడ్డి జిల్లా యాచారంలో విధులు నిర్వహిస్తున్న బి. శ్రీకాంత్‌రెడ్డిని,యాదాద్రి భువనగిరి జిల్లాకు,రంగారెడ్డి జిల్లా జిల్లెడ్‌చౌదర్‌గూడెంలో విధులు నిర్వహిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లాకు,రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న పి. చిన్న అప్పల నాయుడును,సూర్యాపేట్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నఫీస్ ఫాతీమాను,వికారాబాద్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లా జిన్నారంలో విధులు నిర్వహిస్తున్న బి. రవికుమార్‌ను,యాదాద్రి భువనగిరి జిల్లాకు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్‌లో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న సదానందంను,హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ డివిజన్‌లో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలతను,హైదరాబాద్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లా హథునూరాలో పనిచేస్తున్న ఎస్. సంధ్యను,వికారాబాద్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి. దశరథ్‌ను,హైదరాబాద్ జిల్లాకు,వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకట్‌స్వామిని,సంగారెడ్డి జిల్లాకు,వికారాబాద్ జిల్లా తాండూర్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న మహేష్‌గౌడ్‌ను,నల్గొండ జిల్లాకు,వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌ను,నారాయణపేట్ జిల్లాకు,వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ నైమత్ అలీని, నారాయణపేట్ జిల్లాకు, జోగులాంబ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న యు. సుభాష్‌నాయుడును వనపర్తి జిల్లాకు,జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.నరేష్‌కుమార్,మహబూబ్‌నగర్ జిల్లాకు,మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న నీరటి శ్రీనివాసులును,నాగర్‌కర్నూల్ జిల్లాకు, మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ రావును,వనపర్తి జిల్లా కలెక్టరేట్‌కు,మహబూబ్‌నగర్ అర్బన్ మండ లంలో విధులు నిర్వహిస్తున్న ఎం. రాధాకృష్ణను,గద్వాల్ జిల్లాకు,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో బి. వేంకటేష్‌ను, నారాయణపేట్ జిల్లాకు,నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్ డివిజన్‌లో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాసులును,నల్గొండ జిల్లాకు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ సలీముద్దీన్‌ను,గద్వాల్ జిల్లాకు,నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. సైదులును,యాదాద్రి భువనగిరి జిల్లాకు, నారాయణపేట్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న తిరుపతయ్యను,మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ చేశారు. నారాయణపేట్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న రాంకోటిని,నాగర్‌కర్నూల్ జిల్లాకు,నారాయణపేట్ జిల్లా దామరగిద్ద మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. నాగజ్యోతిని,సంగారెడ్డి జిల్లాకు, నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. శివ శ్రీనివాస్‌ను,వికారాబాద్ జిల్లాకు,వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న డి. మదన్‌మోహన్‌ను,మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ చేశారు. ఇదిలా ఉండగా 30జూన్,2024లో పదవీ విరమణ పొందుతున్న తహసిల్దార్లను మండల తహసిల్దార్లుగా నియమించకుండా వారిని,జిల్లా కలెక్టరేట్,ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహించేందుకు సి.సి.ఎల్.ఏ. నవీన్ మిట్టల్‌కూడ,వారి పదవీ విరమణను దృష్టిలో ఉంచుకుని బదిలీ చేశారు. బదిలీ అయిన వారిలో నల్గొండ జిల్లా కోనకల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. జ్యోతిని,సూర్యాపేట్ జిల్లాకు, సంగారెడ్డి జిల్లా మానూర్ మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్‌ను,జహీరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా బదిలీ చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.గౌరివత్సలను,వికారాబాద్ జిల్లాకు,మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలంలో విధులు నిర్వహిస్తున్న పి. యేశయ్యను,వనపర్తి జిల్లాకు,జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్. ధనంజయ్‌ను,రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేయడం జరిగిందని సి.సి.ఏల్.ఏ. నవీన్ మిట్టల్ ప్రత్యేకంగా తగిన ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు







హైదరాబాద్,మేజర్ న్యూస్ : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు 20 వేల మంది మధ్యలో అట్టహాసంగా జరిగిన జన్మదిన వేడుక. ఆట పాటలతో అభిమానుల సందడి. ప్రతి సంవత్సరంలానే చేవెళ్ల పార్లమెంట్లోని మెరిట్ మరియు పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేసిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి 'ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్, రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, సామాజికవేత్త సరోజ్ బజాజ్, కొండ కుటుంబ సభ్యులు మరియు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం లోని ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. "ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి పై రూపొందించిన ప్రత్యేక పాట ఆవిష్కరణ మరియు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారి రాజకీయ సామాజిక జీవితానికి సంబంధించిన వీడియో డాక్యుమెంటరీని అభిమానులు ప్రదర్శించడం జరిగింది.



దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని బిఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

## ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజానికి అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతానని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్లో నుండి ప్రజలు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. అనంతరం రాజీవ్ గృాఎహకల్ప వాసులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రజాపాలన దిశగా ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం : కొలన్ హనుమంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాపాలన దిశగా ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, పార్టీ శ్రేణి వద్ద కలిసికట్టుగా సమన్వయంతో పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కాలనీలో గత ప్రభుత్వంలో సమస్యలను పరిష్కరించకుండా ఉండిపోయిన సమస్యలను కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై స్పందించిన నాయకులు సమస్యలను పరిష్కార దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మహిళ అధ్యక్షురాలు ఇందిర, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లక్ష్మారెడ్డి, ఎం శ్రీనివాస్, గంగాధర్, కృష్ణంరాజు, నరసింహ రెడ్డి, రామచంద్రనాయక్, ఏ సత్తిరెడ్డి, వర్మా రాజు, శ్రీనివాసరాజు, పితాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ పి రాజా రాజేశ్వరి మహిళా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్. ప్రారంభోత్సవం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చందానగర్‌లో ఏ పి రాజా రాజేశ్వరి మహిళా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మహిళా దక్షిణ సమితి దాని కొత్త శాఖను ప్రారంభించింది. ఇది నగరంలోని మహిళలకు ఉజ్వలమైన, మరింత సాధికారతతో కూడిన భవిష్యత్తు కోసం ఎంతో ఉత్సాహంతో మరియు ఆశతో ప్రారంభించబడింది. చందానగర్‌లోని బ్యాంక్ అత్యాధునిక ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బ్యాంక్ చైర్‌పర్సన్.డాక్టర్ శ్రీమతి, సరోజ్ బజాజ్జీ, ముఖ్య అతిథులు. సజ్జన్ కుమార్ గోయెంకాజీ, ప్రవీణ్ కుమార్జీ, మరియు విశిష్ట అతిథి శ్యామ్ సుందర్ ముండదాజీ (ముఖ్య సలహాదారు), అనిల్ కుమార్ మలూజీ (ఎం డి మరియు సి ఈ ఓ ), మధుసూధన్ సొంతలియాజీ. మున్నా జాగేటియ (సీనియర్ వైస్ చైర్‌పర్సన్) మరియు బ్యాంక్ డైరెక్టర్లు. జి.లక్ష్మి, షీలా సోంతలియా,తి. రేణు లహోటి. శకుంతల నవేందర్, ఏ .సీమా కొఠారి,. ప్రీతి సంఘీ. డా. పుష్ప సంఘి (సీనియర్ మాజీ చైర్‌పర్సన్) తదితరులు పాల్గొన్నారు ది ఏ పి రాజరాజేశ్వరి మహిళా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, దూరదృష్టి గల నాయకురాలు డాక్టర్ శ్రీమతి యొక్క ఆలోచన. సరోజ్ బజాజ్జీ, మహిళలు తమ ఆర్థిక వ్యవహారాలను ఆత్మవిశ్వాసంతో నిర్వహించడానికి వారికి ప్రోత్సాహకరమైన మరియు సహాయక వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యాంకు బలహీనవర్గాల మహిళలకు స్వయం ఉపాధి కోసం రుణాలు అందజేస్తోందని ఆమె తెలిపారు. అంకిత కస్టమర్ సేవే మా సూత్రం మరియు విజయం కోసం అంకితమైన మంత్రం అని చెబుతూ ఆమె ముగించారు. అణగారిన మరియు బలహీన వర్గాల బాలికల అభ్యున్నతి కోసం కృషి చేయాలనే ఆమె కోరిక ఆమెను మహిళా దక్షితా సమితిలో చేరమని ప్రోత్సహించింది, ఆమె సరస్వతీ దేవి మరియు లక్ష్మీ దేవి ఇద్దరికీ చిహ్నంగా వ్యక్తీకరించబడింది, వారి సహకారం మరియు అంకితభావం ఈ విజయాన్ని సాధ్యం చేసింది. బ్యాంకు ముఖ్య సలహాదారు, డైనమిక్ లీడర్, బ్యాంక్‌కు నాయకత్వం వహిస్తున్న శ్యామ్ సుందర్ ముండదాజీ ప్రారంభోత్సవంలో హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం బ్యాంకు మాత్రమే కాదని, ఆర్థిక సాధికారత దిశగా సాగుతున్న ఉద్యమం అని ఆయన అన్నారు.బ్యాంక్ ఎండి మరియు సిఇఒ అనిల్ కుమార్ మలూజీ, ఈ కొత్త బ్యాంక్ బ్రాంచ్ సక్సెస్‌కి అవసరమైన సాధనాలు, వనరులు మరియు సహాయాన్ని అందించడానికి తాను కట్టుబడి ఉన్నానని, వారి కృషి బ్యాంకును కొత్త శిఖరాలకు తీసుకెళ్లింది డాక్టర్ శ్రీమతి ప్రకటించిన చొరవను మధుసూదన్ సొంతలియాజీ అభినందించారు. సరోజ్ బజాజ్జీ, ఎం డిఎస్ కళాశాల నుండి గ్రాడ్యుయేట్ విద్యార్థికి బ్యాంక్ శిక్షణ ఇస్తుందని మరియు ఇంటర్న్‌షిప్ వారి కార్పొరేట్ కెరీర్‌లో అదనపు రెకగా నిలుస్తుందని చెప్పారు.

## డ్రీమ్స్ అన్ లిమిటెడ్ గ్రహణం మొర్రి పిల్లలకు సాధికారత చేకూర్చే స్మైల్ ట్రైన్ స్వచ్ఛంద సంస్థ

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బసవతారకం స్మైల్ ట్రైన్ సంస్థ వారు గ్రహణం మొర్రితో ఇబ్బందిపడుతున్న చిన్నారుల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థ. బసవతారకం స్మైల్ ట్రైన్ వారు హైదరాబాదు లో చిన్నారుల కోసం నాలుగు రోజుల పాటూ థియేటర్ వర్క్ షాపును నిర్వహించారు. డ్రీమ్స్ అన్ లిమిటెడ్ పేరుతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరయు రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆవరణలో నిర్వహించబడిన ఈ వర్క్ షాపులో గ్రహణం మొర్రితో భాదపడుతున్న చిన్నారులలోని ప్రతిభను వెలికి తీసి వారి కలలకు రూపం కలిగించే ప్రయత్నం చేశారు.గ్రహణం మొర్రి లేదా చీలిక పెదవి మరియు అంగిలి తో భాదపడుతున్న చిన్నారులు ఎన్నో ఆరోగ్యపరమైన సవాళ్లను ఎదుర్కొంటారు. వారి వారి భావాలను ప్రకటించడానికి సతమతమవుతూ సమాజంలో వివక్షకు గురవుతుంటారు. వీరిలో మాట్లాడడం, సరిగ్గా పలకగలగడం, సరైన బాడీ లాంగ్వేజ్ తో భావాలను వ్యక్తీకరించడం మరియు వ్యక్తిత్వ వికాసం వంటివి పెంపొందించడానికి నిర్వహించిన వర్క్ షాపులో 25 మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. డ్రీమ్స్ అన్ లిమిటెడ్ పేరుతో తయారు చేయబడ్డ డ్రామా ద్వారా చిన్నారులు తమ తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా ప్రపంచంలోని సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడం నేర్చుకొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అబిజిత్ కొంపి, రెగ్యులేటరీ పోర్ట్ ఫోలియో ప్రయారిటైజైషన్ డైరెక్టర్, లీడ్, హాలియాన్ ఇండియా వారు మాట్లాడుతూ చిన్నారులలో ఆత్మ విశ్వాసం నింపడానికి బసవతారకం స్మైల్ ట్రైన్ వారు చేసిన ప్రయత్నం ఎంతో ప్రశంసనీయం అన్నారు. తద్వారా ఆత్మన్యూనత తో భాదపడుతున్న వారు తమ తమ భావాలను మరింత ధైర్యంగా వ్యక్తీకరించగలుగుతారని అభిప్రాయపడ్డారు.అనంతరం డా. డి ముకుంద రెడ్డి, ప్రొఫెసర్ ప్లాస్టిక్ సర్జరీ మరియు ప్రాజెక్టు డైరెక్టర్, బసవతారకం స్మైల్ ట్రైన్ వారు మాట్లాడుతూ గ్రహణం మొర్రితో భాదపడుతున్న చిన్నారులు సమాజంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొంటూ ఇప్పటికే జీవితంలో పలు యుద్దాలను చేసి వచ్చిన వారన్నారు. ఇలాంటి థియేటర్ వర్క్ షాపుల ద్వారా వారి వారి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా భవిష్యత్తులో ఎన్నో మంచి అవకాశాలు అందిపుచ్చుకోగలరన్నారు.కార్యక్రమంలో ముందుగా మమత కరోల్, సీనియర్




వైస్ ప్రెసిడెంట్ మరియు రీజనల్ డైరెక్టర్ – ఆసియా, స్మైల్ ట్రైన్ వారు మాట్లాడుతూ గ్రహణం మొర్రి అనేది పై పెదవి లేదా నోటి పై భాగంలో పుట్టినపుడు ఏర్పడే శారీరక లోపమని వివరించారు. 770 మంది చిన్నారులల ఒకరికి వచ్చే ఈ ఇబ్బంది చిన్నారులలో ముఖంలో పలు మార్పులకు కారణం కావడమే కాకుండా వారిలో తినడానికి, గాలి పీల్చడానికి, వినడానికి, మాట్లడడానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందన్నారు. వీరు సమాజంలో ఒంటరి వారై వివక్షకు గురవుతున్నారని వివరించారు.అనంతరం కార్యక్రమంలో శిక్షణ పొందిన చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి ఆహూతులను ఆకట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అబిజిత్ కొంపి, రెగ్యులేటరీ పోర్ట్ ఫోలియో ప్రయారిటైజైషన్ డైరెక్టర్, లీడ్, హాలియాన్ ఇండియా – డా. డి ముకుంద రెడ్డి, ప్రొఫెసర్ ప్లాస్టిక్ సర్జరీ మరియు ప్రాజెక్టు డైరెక్టర్, బసవతారకం స్మైల్ ట్రైన్ – మమత కరోల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు రీజనల్ డైరెక్టర్ – ఆసియా, స్మైల్ ట్రైన్ లతో పాటూ మిస్ అర్చనా సురేష్, డైరెక్టర్, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్, పరిశ్రమల విభాగం, తెలంగాణా ప్రభుత్వం డా. బసంత్ కుమార్ రాయని, హెడ్, అనస్థీషియా విభాగం, తో పాటూ డా. కె వి వి యన్ రాజు, సర్జికల్ ఆంకాలజిస్టు, డా విభావరి నాయక్, అనస్థీషియాలజిస్టు, లతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, దాతలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల భిష్ముడు మల్లయ్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలుగు రాష్ట్రాల మత్స్యకారుల మహానాయకుడు మల్లయ్య , మత్స్యకారుల భిష్ముడుగా ఘనతకెక్కాడని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వక్కలభరణం కృష్ణమోహన్ అన్నారు . సుల్తాన్ బజార్ బిసిసిఇ భవన్ లో, ఆదివారం మల్లయ్య గారి ప్రధమ వర్ధంతి సభ జరిగింది . ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ... బీసీ కులాలకు ముఖ్యంగా సంచారం జాతుల హక్కులకు పరిరక్షణ కోసం తన చివరి శ్వాసగా పోరాడాలని ఆయన పేర్కొన్నారు .రాష్ట్రంలో జరిగిన బిసి కులాల హక్కుల కోసం గౌతు లచ్చన్న ,కొండ లక్ష్మణ్ బాబూజీ అడుగుజాడల్లో మల్లయ్య చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాష్ట్రంలో అనంతరామన్ కమిషన్ ఏర్పాటులో మల్లయ్య కృషి అద్వితీయమని అయన పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాలపై రాజీ పడలేదని తెలిపారు. మల్లయ్య స్మారక పురస్కారాలను అందజేయాలని ఆయన మత్స్యకారుల నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మెట్టు సాయిప్రసాద్, బీసీ (ఎ) కుల రిజర్వేషన్ల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బాలయ్య, ప్రొఫెసర్ సుదర్శన్, డాక్టర్ బొమ్మరబోయిన లక్ష్మయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, ఉపాధ్యక్షులు శివరత్నం, భగవాన్, ఏ.ఎల్. మల్లయ్య కుమారులు అంబటి సత్యనారాయణ ,అంబటి శ్రీనివాస్, అంబటి సుధాకర్, అంబటి సంతోష్ , మల్లేష్, గంగపుత్ర సంఘం మహిళా నాయకురాలు సంగీత, స్వర్ణలత , మాధవి లత భారతి,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గద్దకు స్నానం చేయించిన జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లైయ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్:గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ గద్ద ఆకస్మాత్తుగా పైనుంచి నేలమీద పడడంతో గత కొన్ని రోజులుగా నడవలేని పరిస్థితి ఉంది. స్వల్ప గాయంతో బాధపడుతున్న గద్దను నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుకవైపునగల జంతు ప్రేమికుడు,సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్ళైయ్, ఆ గద్దను ఆక్కున చేర్చుకుని,ప్రతి నిత్యం గద్దకు కావల్సిన అహారాన్ని,తాగునీళ్ళను అందిస్తున్నారు. ఆదివారం గద్దకు ప్రత్యేకంగా స్నానం చేయించారు. అనంతరం త్రిమూర్తి పిళ్లైయ్ మాట్లాడుతూ తనకు జంతువులు,పక్షులు అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఏలాంటి పక్షులకు ఆపద వస్తే తాను ముందుగా స్పందిస్తానని ఆయన చెప్పారు.

## ఘనంగా కళాతపస్వి డా.కే.విశ్వనాథ్ 94వ జయంతి వేడుక...




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కళానిలయం కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ దర్శకుడు పద్మశ్రీ,కళాతపస్వి డా.కే.విశ్వనాథ్ 94వ జయంతి వేడుకలు చిక్కడపల్లి త్యాగరాయగానసభలో వైభవంగా జరిగాయి. డా.కే.విశ్వనాథ్ అవార్డును ప్రముఖ ఒడిస్సీ నృత్యాకారిణి ,భారతీయ శాస్త్రీయ నృత్యసంగీతాలకు తన జీవితాన్ని అంకితం చేసిన షారౌన్ లోయెన్‌కు ప్రదానం చేసారు.తెలంగాణ హైకోర్టు జస్టిస్ జీ.రాధారాణి,నృత్యగురువు ఎస్పీ భారతి,డా.వంశీరామరాజు,కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్‌లు అతిథులుగా హాజరయ్యారు. కళానిలయం వ్యవస్థాపకులు ఏ.సురేందర్ ,పుష్పలతలు చేస్తున్న కళాసేవను అభినందించారు.అవార్డు గ్రహీత ను ప్రశంసించారు.

# రైతుల పోరాటాన్ని మోడీ రబ్బర్ బుల్లెట్లు ఆపలేవు




### ఇంక్లాబ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జానీ ఉమర్ హెచ్చరిక

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రామాలయం, రామరాజ్యం, దేశమంతా ఇంటింటికి రాముడి అక్షింతలు, జై శ్రీరామ్ పేరుతో ఆర్.ఎస్.ఎస్, మోడీ ప్రభుత్వం రైతులను నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపుతున్నదని ఇంక్లాబ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జానీ ఉమర్, ఇంక్విలాబ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎం హుస్సేన్ లు ఆరోపించారు. మోడీ ప్రభుత్వం కాల్చి చంపిన శుభకరన్ సింగ్ హత్యను ఖండిస్తూ ఆదివారం ఇంక్లాబ్ సేన తో పాటు ఇతర బావ సారూప్యత కలిగిన కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ జానీ ఉమర్ మాట్లాడుతూ.. మోడీ రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ, 2020 సంవత్సరంలో రైతులు నడిపిన పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిన విషయం గుర్తు చేశారు. ఆ సందర్భంగా మోడీ ఇచ్చిన కనీస మద్దతు ధరకు చట్టం ఇస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని ఆవేదన చెందారు. ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులు ప్రజాస్వామ్య బద్దంగా పోరాడుతుంటే, వారిపై అప్రజాస్వామ్యంగా, క్రూరంగా రబ్బరు బుల్లెట్ లు కురిపించి ఒక యువ రైతు ను కాల్చి చంపడం దుర్మార్గం అని ఆక్రోశించారు. ఇది రైతు,ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని స్పష్టం చేశారు. రైతులు న్యాయమైన కనీస మద్దతు ధర అమలును కోరుతున్నారని, రైతన్నలు తమ కష్టానికి, వ్యవసాయంపై ఉన్న అంకితభావానికి తగిన నష్టపరిహారం కోసం రైతుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక భారాలను తగ్గించడానికి, వారి వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడానికి దేశం యొక్క శ్రేయస్సుకు దోహదపడేలా వారిని శక్తివంతం చేయడానికి ఎంఎస్పీ అమలు కీలకమైన చర్యగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ నిరసన సమావేశంలో ఇంక్లాబ్ సేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మెట్రో రైల్ లైన్ పనులు ప్రారంభించాలి

## -మేడ్చల్ మెట్రో సాధన సమితి డిమాండ్




అల్వాల్,మేజర్ న్యూస్ : మేడ్చల్ ప్రాంతానికి మెట్రో రైల్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి డిమాండ్ చేసింది. ఆదివారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని సుచిత్ర జంక్షన్ వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ బిజెపి నాయకుడు భరత్ సింహారెడ్డి, మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యకర్తలు మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్, ఉదయ్ గుప్తాలు మాట్లాడుతూ.. సుచిత్ర కొంపల్లి మేడ్చల్ మార్గంలో ఇక నైనా ప్రభుత్వం స్పందించి మేడ్చల్ మెట్రో రైలు పనులను ఫేస్ టు లో ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫేస్ టు లో రాకపోతే ఈ ప్రాంత ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పులో ఉన్న గచ్చిబౌలికి, పడమర ఉన్న ఉప్పల్- ఎల్బీనగర్ కి, దక్షిణాన ఉన్న శంషా బాద్ తో పాటు అన్ని ఏరియాలకి మెట్రో రైల్వే లైన్ వచ్చింది కానీ, ఉత్త రాన ఉన్న మేడ్చల్ ప్రాం తానికి మెట్రో రైలు రాకపోవడం బాధాకరమ న్నారు. రోజు రోజుకు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం లో కొత్తగా వస్తున్న వెంచ ర్లు, హాయ్ రైస్ అపార్ట్మెం ట్స్ వల్ల జనాభా విపరీ తంగా పెరిగి పోయి, ట్రాఫి క్ సమస్యలు తలెత్తుతు న్నాయని తెలిపారు. అందువల్ల త్వరితగతిన ఈ ప్రాంతానికి మెట్రో రైలు లైన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి డిమాండ్ చేస్తుందన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటాం

## - వేసవిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలి - ఎస్ఈ కరుణాకర్ బాబు





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: వేసవిని దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా కరెంట్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ సరూర్నగర్ ఎస్ఈ కరుణాకర్ తెలిపారు. శనివారం హయత్ నగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించకూడదని సూచించారు. ఎలాంటి కారణాలతో అయినా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే సకాలంలో స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని 24 గంటల విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిత్యం అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా వారి ఎఫ్ఓసీ పరిధిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని చెప్పారు. ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్లు పీక్ లోడ్ అవర్స్ టంగ్ టెస్టింగ్ రీడింగ్ తీసుకుని రిపోర్ట్ అందజేయాలని సబ్ డివిజన్ ఏఈలను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెం: 7901679095కి కాల్ చేయాలని వినియోగదారులకు సూచించారు. ఈ సమావేశంలో సరూర్నగర్ డీఈ కే.రామకృష్ణ, ఈడీఈ యుగేంధర్, ఏఈలు ఆంజనేయులు, చంద్రమౌళి, దిలీప్, జ్యోతి, నాలుగు సెక్షన్ల పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తా

## -హస్తినాపురం డివిజన్ సమగ్రాభివృద్ధే తన లక్ష్యం
## -కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఆదివారం డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో కాలనీవాసులతో కలిసి జరుగుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఎస్ ఎన్ డి పి ద్వారా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులు పూర్తికావడంతో గుంతల మయంగా మారిన రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులు చేర్పించాలని కాలనీవాసులు కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే రిస్టోరేషన్ పనులకు జిహెచ్ఎంసి ద్వారా నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్కును అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. డ్రైనేజ్ సమస్య ఇతర సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ లోని ప్రతి కాలనీలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్న ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,కోశాధికారి అంజిరెడ్డి ,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ,నర్సిరెడ్డి ,ఫణికుమార్ ,స్వామి రెడ్డి ,కర్ణాకర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం



అల్వాల్,మేజర్ న్యూస్ : అల్వాల్ పట్టణ పరిధిలోని పాకాల కుంటలో ప్రసిద్ధి చెందినమల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి కళ్యాణం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. తదనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం అగ్ని గుండాలు, గొలుసు తెంపుట తదితర కార్య క్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాద వ్ , టి.మల్లేష్ యాదవ్ కుమార్, నర్సింగ్ రావు,ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థల కాంట్రాక్టును వెంటనే రద్దు చేయాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ,13 లోని హిందూ స్మశాన వాటికల సేవా సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం చింతలబస్తీ పంచాయతీ కమిటీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్మశాన వాటికలో కమిటీ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై మరియు ప్రభుత్వ సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా తాజ్ బంజారా వారు కుంట చెరువును శుభ్రపరుస్తామని వాటర్ ప్లాంట్ పెట్టి మూసి నీళ్లు లేకుండా చేస్తామని స్మశాన వాటికల స్థలాన్ని లీజుకు తీసుకొని ఇంతవరకు ఎటువంటి పనులు చేయనందుకు చర్చించడం జరిగిందనీ సభ్యులు తెలిపారు. దీని విషయంలో ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వాలని వారి యొక్క లీజును క్యాన్సల్ చేసి స్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా ప్రభుత్వ సహాయం పొందాలని నిర్ణయించడం జరిగిందనీ సభ్యులు తెలిపారు .స్మశాన వాటిక స్థలంలో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని, నిత్య పర్యవేక్షణ ఉంచాలని, ప్రభుత్వం ద్వారా వారిపై చర్యలు తీసుకునే విధంగా నిత్యము పోరాడుతూ ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో చింతలబస్తీ పంచాయతీ కమిటీ, అధ్యక్షులు వినయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అజయ్ కృష్ణ, ప్రేమనగర్ పంచాయతీ కమిటీ అధ్యక్షులు దాసరి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి కే భగవాన్ దాస్, కోశాధికారి జి సుధీర్ కుమార్, వీర్ నగర్ పంచాయతీ కమిటీ ప్రధాన కార్యదర్శి జి మోహన్ , స్మశాన వాటికలో సేవా సంఘం అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి విజయ్ కృష్ణ కోశాధికారి ..రాజు, ముఖ్య సలహాదారులు .యాదగిరి మరియు నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు







కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బంజారాలను చైతన్యపరిచి వారిని మంచి మార్గంలో నడుచుకునే విధంగా దిశా నిర్దేశం చూపిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కర్మన్ ఘాట్ క్రాంతి క్లబ్ ప్రాంగణంలో దేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను బంజారా వికాస్ పరిషత్ గోపి సింగ్ నాయక్ , బంజారా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బాలాజీ రాథోడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరువుకున్నారు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ . బంజారా హక్కుల కోసం నైజాం సర్కారుతో వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అని గుర్తు చేశారు. బంజారా లు ముందుగా ఏ కార్యక్రమం తలపెట్టిన ముందుగా సేవాలాల్ మహారాజు ను పూజించుకొని ముందుకు సాగితే ఆ కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందని బంజారాల ప్రగాఢ నమ్మక మన్నారు. బంజారాల సంక్షేమం కోసం ఆయన బ్రహ్మచారిగా మిగిలి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయక్ , హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి, టెంపుల్ డైరెక్టర్ నారగోని శ్రీనివాస యాదవ్ ,సేవాలాల్ మందిర్ చైర్మన్ మాజీ సర్పంచ్ కేతావత్ రాము నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు రాజు నాయక్ , డాక్టర్ శంకర్ నాయక్ , రిటైర్డ్ ఐఆర్ఎస్ లక్ష్మణ్ నాయక్ ,రామావత్ అంజయ్య నాయక్, ధర్మ నాయక్, శ్రీ రామ్ నాయక్ ,రవిరాథోడ్, వినయ్, బాబు అఖిల్, సాయి రాజ్ నాయక్ గిరిజన సంస్కృతి ధర్మనాయక్ బంజారా టీవీ రవీందర్ నాయక్ ప్రసాద్, రాజ్ కుమార్ యాదవ్, రమేష్ యాదవ్ ,రాము ,అమలా గోపి సింగ్ ,బిక్కు నాయక్, కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కూకట్ పల్లి జాయింట్ సెక్రెటరీ జయ కుమార్ గుప్తా**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఐజేయూ అనుబంధ సంస్థ అయిన టీయూడబ్ల్యూజే కూకట్ పల్లి జాయింట్ సెక్రటరీ ఎల్లకొండ జై కుమార్ గుప్తా ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రతిక్షణం పాటుపడే శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కూకట్ పల్లి జర్నలిస్టుల తరవున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గత 10 సంవత్సరాలుగా ఎదురుకొంటున్న జర్నలిస్ట్ ల సమస్యలు తెలిసిన శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేస్తారని ఆకాంశిస్తూ మరోమారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోమియోపతి క్లినిక్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : అనంత హోమియోపతి క్లినిక్ ను ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లిలో డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి డాక్టర్ చంద్రశేఖర్, సుచరితలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా శాస్త్రీయమైన వైద్య విధానం హోమియోపతి అని, పేదవాళ్లు, కార్మికులు తక్కువ ఖర్చుతో విలువైన వైద్యాన్ని పొందవచ్చన్నారు. అందరూ ఈ సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతయ్య, శేఖర్, శంకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల సంస్మరణలో హెచ్‌ఎంఏటి ముందు వరసలో ఉంటుంది

**అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు డా. గోపాలకృష్ణ , డా. దుర్గాప్రసాద్‌లు**





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హోమియోపతి వైద్య అభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులను ప్రతి సంవత్సరం స్మరించుకోవడం హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ ఎం ఎ టి ) ప్రథమ కర్తవ్యమని అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు గుర్తు చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం హిమాయత్ నగర్ లోని హెచ్ ఎం ఎ టి భవన్, జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ పి. శేషాచారి, డాక్టర్ బి . లక్ష్మీనారాయణ ల సంస్మరణ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో వారి చిత్రపటాలకు ముఖ్య అతిథులు, అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు పూలతో నివాళులు అర్పించారు. హెచ్ఎమ్ఏటి అధ్యక్షులు డాక్టర్ గోపాలకృష్ణ స్వాగతో పన్యాసం చేస్తూ ... డాక్టర్ టి. శేషాచారి, డాక్టర్ డి. లక్ష్మి నారాయన్ లు హోమియోపతి వైద్యులుగా సాధించిన ఘనతలను వెల్లడించారు. ప్రధాన వక్తలుగా డాక్టర్ ఏ. ఎమ్ రెడ్డి, డాక్టర్ టి. మురళి పాల్గొని చిన్న పిల్లలలో తరచుగా వచ్చే ఆటిజం మరియు వ్యాధుల చికిత్సలో హోమియోపతి వైద్యం ప్రాధాన్యతల గురించి వివులంగా వివరించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... డాక్టర్ సి. ఎల్ . మోడీ హోమియోపతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తాము హోమియోపతి వైద్యం ప్రగతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల బాటలో నడిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. హెచ్ఎమ్ఏటి భవన్ ఎల్లవేళలా హోమియోపతి వైద్యులకు అండగా నిలుస్తూ, వారినీ మంచి వైద్యులుగా తీర్చిదిద్దేందుకు సహకారం అందజేస్తుందని వెల్లడించారు. హోమియోపతి వైద్యం అభివృద్ధి కోసం ఎంతోమంది మహనీయులు వారి జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వారు చూపిన బాటలో నడవడమే మనమందరము వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ దుర్గాప్రసాద్ లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా చేపూరి శంకర్

**నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు చెన్నయ్య**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వనస్థలిపురంనకు చెందిన సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రాన్ని అందజేశారు. సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేపూరి శంకరయ్య సామాజిక వర్గ అభ్యున్నతి కోసం కూడా పని చేయాలనే సంకల్పంతో జిల్లా అధ్యక్షునిగా నియమించామని ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహస్తు కాలనీల వాసుల మన్ననలు పొందిన చేపూరి శంకరయ్య అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అందులో భాగంగా ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా తన వంతు కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చేపూరి శంకర్ మాట్లాడుతూ సమాజ హితం కోరుతు సామాజిక కార్యక్రమాలు నిర్వహించే తన సేవలను గుర్తించి తనను మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు సంతోషంగా ఉందని, పెద్దల ఆశీస్సులలతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన చేతనైన సహకారం అందజేస్తు అట్టడుగున ఉన్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ముందుకు సాగుతానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ సందర్భంగా చేపూరి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ మాల మహానాడు అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదర్శ్ మౌర్య, ఖైరతాబాద్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు బూరుగు రమేష్, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి, భారతీయ భీమ్ సేన రాష్ట్ర సీనియర్ నాయకులు చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్. షర్మిల కుమారుడు రాజారెడ్డి పెళ్లి వేడుకలో డా. వీర బోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, కాంగ్రెస్ నేత వై.యస్. షర్మిల కుమారుడు రాజారెడ్డి పెళ్లి వేడుకలో సామాజిక కార్యకర్త, ఎల్బీనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. వీర బోగ వసంత రాయలు పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు రాజారెడ్డి, ప్రియా దంపతుల రిసెప్షన్ వేడుకలో డా. వీర బగ వసంత రాయలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వై.యస్ అన్న, వై.యస్ కుటుంబం అన్న తనకెంతో అభిమానమని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు తెలిపారు. పెద్ద కుటుంబం రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని కల్గించిందని, ఈ సందర్భంగా అమ్మ వై.యస్. విజయమ్మ తో కాసేపు మాట్లాడినట్లు డా. వీర బోగ వసంత రాయలు తెలిపారు.

# అలరించిన అన్నమయ్య సంకీర్తన మాధుర్యం భక్తి సంగీత కార్యక్రమము



హైదరాబాద్, మేజర్ న్యూస్: పవిత్ర మాఘ మాసాన్ని పురస్కరించుకుని, శ్రీ మహావిష్ణువు స్మరణలో స్థానిక నల్లకుంట శ్రీ శృంగేరి శంకర మఠం ప్రాంగణములో అన్నమయ్య పరివారము, ఎస్. పి. నగర్, మౌలాలి, హైదరాబాద్ వారి నిర్వహణలో, శ్రీ శృంగేరి శంకర మఠం వారి సౌజన్యంతో ది. 25-02-2024 ఆదివారము నాడు "అన్నమయ్య సంకీర్తన మాధుర్యం" భక్తి సంగీత కార్యక్రమము ఆసాంతము కన్నుల పండువగా జరిగినది.'అన్నమయ్య సంకీర్తన చూడామణి' శ్రీమతి ఎన్. సి. శ్రీదేవి (తిరుపతి) తమ మధురగానంలో పాడిన 'శ్రీమన్నారాయణ', 'దేవా నమో దేవా ', 'నీ నామమే మాకు', 'ఇట్టివాని నన్ను', 'కొమ్మా నీ చక్కదనము', 'మూసిన ముత్యానకేలే', 'ఏమని పొగడుదుమే', 'రాముడీతడు', 'వెన్నముద్ద కృష్ణుడు', 'అదివో అల్లదివో' మొదలగు సంకీర్తనలతో పాటు శ్రీమతి స్నేహాంకిత ఆలపించిన 'అంతయు నీవే హరిపుండరీకాక్ష', 'ఇందరికి అభయమ్ము లిచ్చుచేయి', 'తెలిసితే మోక్షము' కీర్తనలు స్వామి భక్తులను ముగ్ధులను చేసాయి. చివరగా శ్రీమతి శ్రీదేవి గానము చేసిన 'చూడరమ్మ సతులాలా' సంకీర్తనతో స్వామివారి ఉభయ దేవేరులకు మంగళ నీరాజనాలు అర్పించటంతో కార్యక్రమము ముగిసినది.తిరుపతి అన్నమయ్య ప్రాజెక్ట్ కళాకారులు సర్వశ్రీ ఎన్. బాలాజీ (కీబోర్డ్), పి. పాండురంగారావు (తబలా), పి. సురేష్ (రిథమ్స్) చక్కటి వాద్య సహకారమును అందించి శ్రోతల ప్రశంసలను అందుకొన్నారు. అన్నమయ్య పరివారము వ్యవస్థాపకులు యనమండ్ర వెంకట కృష్ణయ్య, సభ్యులు కందుకూరి సుబ్రహ్మణ్యం, వై. పురంధర్, కాండూరి శ్రీలక్ష్మి, కె. ఎన్. సంగీత ; శంకర మఠం శాఖాధిపతి కె. కృష్ణారావు; ప్రముఖ వాగ్గేయకారులు నల్లాన్ చక్రవర్తి మూర్తి , సీనియర్ పాత్రికేయులు జి. వల్లీశ్వర్ తదితరులు పాల్గొని చివరలో కళాకారులను ఘనముగా సత్కరించారు.

# శ్రీరేణుక ఏల్లమ్మ ఆలయంలో ఘనంగా మారు బోనాల పూజ కార్యక్రమం



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని శ్రీ రేణుక ఏల్లమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం మారు బోనాల పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ,బొడ్రాయి ప్రతిష్టాపనకోసం సహకరించిన వారందరికి నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ కుటుంబీకులు ప్రత్యేకంగా అమ్మవారికి బోనాలను సమర్పించి,తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

# వయోవృద్ధుల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

**ప్రత్యేక వైద్యనిపుణులు, సేవలందించే సంస్థలకు పెరుగుతున్న ప్రాధాన్యం**

హైదరాబాద్, మేజర్ న్యూస్: మధుమేహం, వయోభారంతో శరీరంలో వచ్చే మార్పులు, వినికిడిలోపం, చూపు మందగించడం వంటి సమస్యలు వృద్ధుల జీవనయానాన్ని సంక్లిష్టం చేస్తాయని, ఇలాంటి సమయంలో వారికి కుటుంబసభ్యుల చేయూతతోపాటు వైద్యసమస్యలను గుర్తించి చికిత్స అందించే జెరొంటాలజిస్ట్ (వృద్ధుల వైద్యనిపుణుల) అవసరం ఎంతో ఉందని సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్, ప్రముఖ జెరియాట్రిక్ స్పెషలిస్ట్ డాక్టర్ వసంత్కుమార్ అభిప్రాయపడ్డారు. తీసుకునే ఆహారం,తేలికపాటి వ్యాయామాలు, ఆరోగ్య కరమైన జీవన విధానంతో..ఈ సమస్యలను చాలావరకు నివారించవచ్చని ఆయన సూచించారు. సీనియర్ సిటిజన్ల ఆరోగ్య సంరక్షణలో ప్రివెంటివ్ మెడిసిన్, జెరొంటాలజిస్ట్ లతోపాటు వారికి అన్ని రకాలుగా సేవలందించే సంస్థల ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. వయోవృద్ధుల ఆలనాపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్డర్ ఎయిడ్ సంస్థ ఆదివారం బంజారాహిల్స్లోని ఎమ్మెల్యే కాలనీలో ఉన్న ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషన్ కేర్ సెంటర్లో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన సీనియర్ సిటిజన్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వృద్ధుల అవసరాలను కనిపెట్టుకుని ఉండి వారి ఆరోగ్య సమస్యలకు మందులు అందించడం, ఆలనాపాలనా చూసుకోవడం అత్యవసరమని డాక్టర్ వసంత్ నొక్కిచెప్పారు. ఈ నేపథ్యంలో వృద్ధులు.. ముఖ్యంగా ఒంటరి వృద్ధుల సంరక్షణలో ఎల్డర్ ఎయిడ్ లాంటి సంస్థల అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ ప్రతినిధులు సతీష్, పవన్, ఎల్డర్ ఎయిడ్ ప్రతినిధులు మందిరా జయసింహ తదితరులు పాల్గొన్నారు. దేశంలో వయోవృద్ధుల సంఖ్యతోపాటు ఉన్నత



విద్యను అభ్యసించి, ఉద్యోగం, ఉపాధికోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే యువత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ ఒంటరిగా ఉంటున్న తల్లిదండ్రులకు వయసుమీద పడే కొద్దీ మధుమేహం, రక్తపోటు వంటి రుగ్మతలు, వయోభారంతో వచ్చే ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ సవాళ్లను దశాబ్ద కాలం కిందటే గుర్తించిన ఎల్డర్ ఎయిడ్ సంస్థ 2015లో ఎల్డర్ ఎయిడ్ వెల్నెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించి వృద్ధుల సంరక్షణ బాధ్యతలో పాలుపంచుకుంటోంది. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైన పరీక్షలు చేయించడం, సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే చికిత్స అందించడం, ఇతర రకాలైన సేవలను సమర్థంగా అందిస్తోంది. తమవారు దగ్గర లేరనే లోటు రాకుండా చూసుకుంటోంది.

# 'లైబ్రరీ స్వీపర్ల జీతాలను పెంచాలి'



ముషీరాబాద్ మేజర్న్యూస్ : నగరంలోని స్వీపర్ల జీతాలు పెంచాలని,చిక్కడపల్లిలోని స్వీపర్ల జీతాలు పెంచాలని స్వీపర్లు ఓ ప్రకటనలో సీఎం రేవంత్రెడ్డిని .లైబ్రరీ అధికారులను ఓ ప్రకటనలో కోరుతున్నారు.లైబ్రరీ ముందు తరం స్వీపర్లు వేతనం రూ.25నుండి ప్రారంభమైంది.వారసత్వంగా వచ్చిన ఈ ఉద్యోగాల్లో 2011నుండి రూ.2200 జీతం స్వీపర్లుకు అందాయి. ప్రస్తుతం రూ.12వేలు జీతం స్వీపర్లకు ఇస్తున్నారు.కరోనా తరువాత స్వీపర్లను తొలగించి పొదుపు సంఘాలకు స్వీపర్ల వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పగించింది.సీసీఎల్ సిటీసెంట్రల్ లైబ్రరీ ఉద్యోగుల డిమాండ్,పోరాటం మేరకు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న స్వీపర్లు కొనసాగుతున్నారు. నగరంలో లైబ్రరీ వ్యవ స్థ ప్రారంభం నుండి కొనసాగుతున్న ఈ స్వీపర్ల వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని స్వీపర్లు కోరుతున్నారు. వేతనం పెంచాలని నేటి ఆధునికనగర జీవితంలో నిత్యావసర సరుకుల ధరలు పెరగడం,జీవన వ్యయం పెరగడంతో ఇప్పుడు ఇస్తున్న వేతనాలు సరిపోవడం లేదని స్వీపర్లు వాపోతున్నారు.కనీస వేతనం రూ.20వేలకు పైగా ఉండాలని స్వీపర్లు కోరుతున్నారు.గ్రంథాలయ వ్యవస్థ ప్రగతికి ఎంతో దోహదపడుతున్న స్వీపర్ల వ్యవస్థలో ఉన్న ఉద్యోగుల కృషిని ప్రభుత్వం గుర్తించాలని స్వీపర్లు కోరుతున్నారు.

# ఆలూరి కవిత్వం ' హరివిల్లు ' ఆవిష్కరణ..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : హరివిల్లు (ఇంద్రధనస్సు)- ఆలూరి కవిత్వం ఆవిష్కరణ సభ విద్యానగర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది.ఎంపీ ఆర్.క్రిష్ణయ్య ఈ కవిత్వాన్ని ఆవిష్కరించారు. కవుల సంఘం సుతారం వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 100కవితలు ఈపుస్తకంలో ఉన్నాయి.కనిపించే దైవం నాన్న,ఆధునిక ప్రజ్ఞాశాలి సినారె,తెలంగాణ వైతాళికుడు సురవరం,మనుషులు మారాలి..ఇలా వీరి కవితాశీర్షికలు ఉన్నాయి.సాంస్కృతిక,కళా,సేవారంగాల్లో కృషిచేస్తున్న డా.ఎన్.ఇందిరకు హరివిల్లును అంకితం చేసారు కవి విల్సన్.ఆలూరి విల్సన్సరోజదంపతులను,ఆలూరి విక్రమ్,దివ్య,ఫెలిక్స్,ఆలూరి రాజ్కుమార్లను ,కవి విల్సన్ను ఎంపీ ఆర్.క్రిష్ణయ్య అభినందించారు.వివిధ సామాజిక అంశాలపై కవి స్పందిస్తూ కవిత్వం రాయడాన్ని ఆర్.క్రిష్ణయ్య అభినందించారు.తన తల్లి ఆలూరి కరుణమ్మ ఆశీస్సులతో తాను ఈ కవిత్వప్రస్థానంలో ఉన్నానని ఆలూరి విల్సన్ పేర్కొన్నారు.

# కరెంటు షాక్తో కార్మికుడి దుర్మరణం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మామిడి పండ్ల కోసం చెట్టు ఎక్కిన కార్మికుడు ,కరెంటు షాక్ తో దుర్మరణం చెందిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన టైల్స్ కార్మికుడు రాజ్మహన్ రాజ్బర్ హిమాయత్ నగర్, టాటా షోరూం ఎదురుగా ఉన్న ఇంట్లో తన అంకుల్ సనత్ రామ్ రాజ్ భర్ తో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో మామిడికాయలు తెంపేందుకు ఇనుపరాడుతో చెట్టు ఎక్కాడు. ఇనుప రాడ్డు చెట్టుకు సమీపంలో వెళ్తున్న కరెంటు తీగకు తగలడంతో కరెంటు షాకుతో సొమ్మసిల్లిపోయాడు. ఇది గమనించిన వాచ్మెన్ తన అంకుల్ తో కలిసి రాజ్మన్ రాజ్ బార్ ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లుగా తెలపడంతో ఘటనపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పరిశోధన చేస్తున్నట్లుగా అడ్మిని ఎస్ఐ నరేష్ వివరించారు.

# అన్నదానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాఘ పూర్ణిమ సందర్భంగా , గాంధినగర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర స్ట్రీట్ నెంబర్ :6 లో వున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద డివిజన్ బీజేపీ నేత హనుమంతు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పూస రాజు బిజెవైఎం పూర్వ అధ్యక్షులు ఏ. వి నయ్ కుమార్ పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.కార్యక్రమంలో బిజెపి నేతలు నవీన్ కుమార్, రవి కుమార్ స్థానికులు శకుంతల, డి కె.శ్రీనివాస్,అశోక్,సాయి వరుణ్ పాల్గొన్నారు.



మూసా పేట ఆంజనేయ నగర్ లోనీ సీతరామ కళ్యాణ మండపంలో ఆదివారం కిడ్జీ మౌంట్ లిటేర స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ గిరిడ చిన్నారావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించారు. సినిమా, భక్తి గీతాల కు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. కథలు చెప్పడం, నాటికలు విద్యార్థుల తల్లిదండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సంచార జాతులుగా,నిరాశ్రయులుగా ఉన్న ప్రజలను ప్రత్యేకంగా గుర్తించి కుల సర్వేలో వివరాలు నమోదు చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మేథో మధన సభ -సామాజిక, ఆర్థిక కుల సర్వే తీర్మానం పై రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపిన మేధావుల సభ -ఆధునిక, సాంకేతిక టూల్స్ తో డిజిటలైజేషన్ పద్ధతిని అవలంబించాలి -మొబైల్ ఆప్ ను రూపొందించి, టాబ్స్ సహకారం తో వివరాలను సేకరించాలి -ఎప్పటి వివరాలు అప్పుడే ప్రధాన సర్వర్ లో నిక్షిప్తం చేయాలి. గోప్యత తో భద్రపరచాలి -వారంలోపు ప్రభుత్వ కుల సర్వేపై రాష్ట్ర ప్రభుత్వానికి నిపుణుల నివేదిక అందచేయనున్నట్లు ప్రకటించిన మేధావుల సభ -త్వరలో బిసి సంఘాల, కుల ప్రతినిధుల సమావేశాల నిర్వహణకు నిర్ణయం**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:వలసలతో, స్థిర నివాసం లేకుండా ఉపాధి అవకాశాలు ఉన్నచోట, జీవనాధారం లభిస్తున్న ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలను ప్రత్యేకంగా గుర్తించాలి , సామాజిక, ఆర్థిక, కుల సర్వే (కుల గణన) లో వారి వివరాలను నమోదు చేయాలని బహుజన మేధావుల సభ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవ తీర్మానం తో కోరింది.ఆదివారం నాడు భారతీయ ఓబీసీ సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో సామాజిక,ఆర్థిక, కుల సర్వే పై మేధో మధనం పేరిట చర్చా వేదికను నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగింది.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఈ సర్వేలో పాటించాల్సిన విధి విధానాలు, కార్యాచరణ పై మేధావుల సభలో సుదీర్ఘ సమాలోచనలు చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణ మోహన్ రావు, ప్రధాన వక్తగా మాజీ చైర్మన్ బి.ఎస్. రాములు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, సామాజికవేత్తలు తమ అభిప్రాయాలను సమగ్రంగా వెలిబుచ్చారు. కార్యక్రమ సమన్వయకర్తగా భారతీయ ఓబీసీ సమాఖ్య అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు వ్యవహరించారు.

సంచార,అర్ధ సంచార ,విముక్త జాతులు,కులాలు నిరాశ్రయులుగా ఉన్నవారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది అందుకోలేక పోతున్న ప్రజలు, ఆధునిక అభివృాఎద్ధి కి దూరంగా, ఇప్పటికీ లెక్కకు మించే పేదలు ఉన్నారు. వివక్షత, ఉదాసీన వైఖరి, అణిచివేతకు గురవుతున్న ప్రజలు ఉండడం సమాజానికి హితం కాదు. ఇలాంటి నిర్లక్ష్య వర్గాలను సమాజ ప్రగతి లో భాగస్వామ్యులను చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తి అని, మేథో మధనం లో సోదాహరణంగా సుదీర్ఘ చర్చ జరిగింది. ఆధార్ కార్డులకు కూడా కనీస అర్హత లేనివారు,ఓటర్ల జాబితా లో కూడా నమోదుకు నోచుకోనివారు, బ్రతుకుతెరువు నిమిత్తం వలసలతో వీలైన ప్రదేశాలలో తాత్కాలిక పాకలు, గుడిసెలు, డేరాల క్రింద ఎలాంటి వసతులు లేకుండా నివసిస్తున్నవారు ఉన్నారు. వీధులలో, గుడుల ముందు భిక్షాటన తో బ్రతుకుతున్నవారు...ఇలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా సేకరించి,కుల సర్వే లో నమోదు చేయాలని మేధావులసభ కోరింది. అలాంటప్పుడే కులసర్వే తో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని మేధోమధన సభ అభిప్రాయ పడింది . ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం మాట్లాడుతూ... ఇప్పటికే ఇలాంటి సర్వేల నిర్వహించిన, నిర్వహిస్తున్న... జనాభా గణన కమిషనర్ , 2011 కుల గణన, కర్ణాటక హెచ్ కాంతరాజా బిసి కమిషన్, హవనూర్, ఓ.చిన్నపరెడ్డి కమిషన్ లు, తమిళనాడుకు చెందిన సత్తనాథన్, అంబాశంకర్, జస్టిస్ జనార్ధనం కమిషన్ లు, నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలు కులసర్వే, కులగణనల నిమిత్తం అవలంభించిన పద్ధతులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలతో నివేదిక సమర్పించనున్నట్లు కృాఎష్ణ మోహన్ వివరించారు.ఇప్పటికే తమ కమిషన్ తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పర్యటనలలో భాగంగా సేకరించిన అంశాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. గౌరవ సుప్రీమ్ కోర్టు , వివిధ రాష్రాల హై కోర్ట్ లు ఇచ్చిన తీర్పులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. కుల సర్వే అంశం లో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలను రూప కల్పన చేస్తున్నదో, ఇంకా స్పష్టత రావాల్సి ఉందని అన్నారు.ఇలాంటి సమావేశాలు ముందస్తుగా నిర్వహించడం వలన మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ బాధ్యతను అప్పగించినా అంకిత భావం తో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ వకుళాభరణం వెల్లడించారు.

సామాజిక వేత్త బిఎస్ రాములు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టబోయే కుల సర్వేలో వివరాలు నమోదు చేసుకోవడం ,ప్రధాన కర్తవ్యంగా ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బిసి సంఘాలు,కుల సంఘాల ప్రతినిధులు ప్రజలను సర్వే జరిగే సందర్భంలో అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా సర్వే వల్ల జరిగే లాభాలు, ఉపయోగాలను అన్ని వర్గాల ప్రజలకు వివరించడానికి ఎక్కడికక్కడ గ్రామ గ్రామాన చైతన్య సభలను నిర్వహించాలని సూచించారు.

ఈ సభలో పలువురు మాట్లాడుతూ ....సర్వేలో వివరాలు సేకరిస్తున్నప్పుడు ఎలాంటి నిర్లక్ష్య ధోరణికి తావు లేకుండా అధికారులు వ్యవహరించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాలలో కుల సర్వేలు జరుగుతున్నప్పుడు వివరాల సేకరణ లో తప్పులు దొర్లినట్లు విమర్శలు ఎదుర్కొన్న సందర్భాలను గమనంలో ఉంచుకోవాలని వారు సూచించారు. 2011లో యు పి ఏ (కాంగ్రెస్)ప్రభుత్వం కులగణన చేపట్టింది. 5,000 కోట్లు ఖర్చు పెట్టింది. ఆ గణన 2014 సంవత్సరం లో పూర్తయ్యింది. 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం 2011 కులగణన వివరాలను బయట పెట్టలేం అని చెప్పింది. తప్పులు దొర్లాయి అని తప్పించుకుంది. తిరిగి కులగణన చేయబోమని ప్రకటించింది.అందుచేతనే రాష్ట్రాలు కుల సర్వేల పేరిట ఇంటింటి సర్వేలు చేపట్టాల్సి వస్తుంది. ఈ దృాఎష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో సర్వే పూర్తి చేస్తే రాష్ట్రంలోని ప్రజలకు ,పేదవర్గాలకు మేలు జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు.కుల సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ముందుకు రావడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేసారు. ఇదొక చారిత్రాత్మక ప్రక్రియగా నిలుస్తుందన్నారు.

# ధన్యవాదాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాంనగర్ డివిజన్ లోని హరి నగర్, మదీనా మజీద్ షబ్బీ భరత్ జగనేకి రాత్ సందర్భంగా వచ్చే భక్తుల కోసం వాటర్ ట్యాంకర్ పంపడం జరిగింది ఈ సందర్భంగా మజీద్ పెద్దలు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ కి మరియు యువ నాయకుడు ముఠా జై సింహ కి కేశవపురం అరుణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి : కొలన్ హన్మంత్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృాఎషి చేస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లో కొలన్ హన్మంత్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో పేదలకు సర్వే నెంబర్ 578, 580లో స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలో గల లక్ష్మీనగర్-2, అంబెడ్కర్-2 వాసులకు భూమి పట్టాలు, ఎలక్ట్రికల్ స్తంబాలు, బోర్ ఉన్నా వారు కట్టుకున్న ఇళ్లను గత ప్రభుత్వంలో కూల్చివేసినారని వారు సిపిఐ నాయకులు ఏసురత్నం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే హన్మంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.యాదయ్య, కె.మల్లేశం, భిక్షపతి, నదీమ్ పాషా, శ్రీను, భాస్కర్, సత్యనారాయణ, బాగారెడ్డి, అచ్చిరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుదాం

### సంత్ శ్రీ సేవాలాల్ జయతి ఉత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలో ఆదివారం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీలలో బంజారాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాహెబ్నగర్ లోని ఆంజనేయ స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై బంజరాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు డివిజన్ పరిధిలో ఘనంగా జరిగాయన్నారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్దాంతానికి పునాది వేసి ఆచరించి చూపాడని తెలిపారు. బంజారాలు ఆనాడు రాజుల కాలం నుండి బ్రిటీష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తు సంచార జీవనం సాగిస్తు ఉండే వారన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతి పురోభివృద్ధి సాధించిందని, శాంతి సమాజ నిర్మాణం కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు



సాగాలన్నారు. మహారాజ్ సూచించిన విధంగా ప్రతి ఒక్కరు విద్యనభ్యసించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బంజారా దళ్ అధ్యక్షులు భరత్ లాల్ నాయక్, రాంబాబు నాయక్, రవికుమార్ నాయక్, చందు నాయక్, సుమానినాయక్, గణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెళ్ళి మల్లన్న దేవాలయాన్ని సందర్శించిన తెలంగాణ బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు ఆదివారం కొమురవెళ్ళి మల్లన్నస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, సునీల్ అగర్వాల్,వై.శ్రీనివాస్,నరేష్, విజయ్,రాజారామ్,నీలేష్,సిద్దు తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# నేడు బీఆర్ఎస్ సమావేశం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీ ఆర్ ఎస్నాయకులుకార్యకర్తలుబూత్ కమిటీ సభ్యులు అనుబంధ సంస్థ కమిటీ సభ్యులు సీనియర్ నాయకుల సమావేశం నేడు. 26 న ఉదయం 11:00 గం ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ డివిజన్ లోని హిమాయత్ నగర్ మండల్ రెవెన్యూ కార్యాలయంలో మూడు డివిజన్లు రాంనగర్ కవాడిగూడ గాంధీనగర్ డివిజన్లకు సంబంధించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వ హిస్తున్నారు.ముఖ్య అతిథి గాముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ మాజీ కార్పొరేటర్శ్రీమతి ముఠా పద్మ నరేష్ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహ హాజరవుతారు.ఈమేరకుడివిజన్ అధ్యక్షుడుముడారవు రాకేష్ కుమార్. ముఠా నరేష్సీనియర్ నాయకులు. ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ లు ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో చర్లపల్లి రైల్వే బ్రిడ్జీ ప్రారంభం

కాప్రా, మేజర్ న్యూస్.. అమృాఎత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచర్ల వైపు వెల్లే రాహదారిపై రైల్వే బ్రిడ్జీ నిర్మాణం చేపట్టారు. రైల్వే ఒవర్ బ్రిడ్జీని దేశప్రదానమంత్రి నరేంద్రమోడి, రైల్వేశాఖ మంత్రి అధికారులతో కలసి విడియో మద్యంతో సోమవారం ఉదయం ప్రారంభిచనున్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రైల్వే అధికారులతో కలసి పాల్గొంటారు.

# గాంధీభవన్‌లో బీసీల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మార్చి 1వ తేదీ నుండి బీసీల మహా పాదయాత్ర తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, హిందూ బీసీ మహాసభ, ఏఐఓబిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పాదయాత్ర పండుగ సాయన్న జన్మస్థానమైన మహబూబ్ నగర్ జిల్లా ,నవాబ్ పెట్ మండల్, మిర్గాన్ పల్లె నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థానమైన కిలాషా పూర్, జనగామ జిల్లా వరకు 360 కిలోమీటర్లు, 23 రోజులు నిర్వహిస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు. ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలువునిస్తూ మహాపాదయాత్ర పోస్టర్ ను గాంధీభవన్లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఊపాదక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఊపాదక్షులు దుబ్బకోటి ఆంజనేయులు, బత్తుల రామ నర్సయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగర నరహరి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్, కోశాధికారి చింతల కుమార్ పాల్గొన్నారు.

# విజయవంత కొనసాగుతున్న విజయ్ సంకల్పయాత్ర






జీడిమెట్ల మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర నాయకత్వం చేపట్టిన విజయ్ సంకల్పయాత్ర విజయవంతంగా కొనసాగుతూ ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చేరింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుండి బీజేపీ శ్రేణులు, భారీ బైక్ ర్యాలీగా కొంపల్లికి చేరుకొని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావ్ కి స్వాగతం పలికారు. కొంపల్లి నుండి ప్రారంభమైన ఈ యాత్ర సుచిత్ర, జీడిమెట్ల, ఐడీపీఎల్ మీదుగా వెళ్లి జగద్గిరిగుట్టలో జరిగె స్ట్రీట్ కార్నర్ సమావేశంతో ముగుస్తుంది. ఈ యాత్రలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు మురలీధర్ రావు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, దేశాన్ని ప్రగతి బాటలో నడిపారని అన్నారు. అయోధ్య శ్రీరామచంద్రుని ఆశీస్సులతో బిజెపి 400కు పైగా సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజ్ గిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, ప్రజలంతా మోడీ వైపే ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భావి భవిష్యత్తుకు ట్వైకండో దోహదం : డాక్టర్ కేశిరాజు రాంపస్రాద్







హైదర్ నగర్, మేజర్ న్యూస్:టైక్వాండో శాంతిని కాపాడడానికి ఉపయోగపడుతుందని డాక్టర్ కేశిరాజు రాంపస్రాద్ అన్నారు. తైక్వండో ఫెడరేషన్ అఫ్ ఇండియా భాగస్వామ్య సంస్థ తెలంగాణ రాష్ట్ర తైక్వండో సంస్థ హైదర్ నగర్, కూకట్ పల్లి లోని శ్రీల టవర్స్ లో తైక్వండో ప్రమోషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో డెబ్బై మంది విద్యార్థులు పాల్గొనగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల బెల్ట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు డా.కేశిరాజు రాంపస్రాద్ విజేతలకు సర్టిఫికెట్స్ బెల్ట్లు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం ఎంతో ప్రధానమైనదని, విద్యార్థులందరూ తప్పనిసరిగ శారీరక ధారుడ్యాన్ని పెంచుకునే తైక్వండో, కరాటే లాంటివి అందరికి తప్పనిసరిగా నేర్పాలని, బాలికలందరికి నిర్బంధంగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని, దానివల్ల భవిష్యత్తులో వారిని వారు కాపాడుకోడానికి ఇది సహాయపడుతుందని, ఈ తైక్వండో సెషన్ వారిని శారీరకంగానూ మానసికంగానూ దృా ఎఢత్వంగా ఉండటానికి చురుకుగాను, వేగవంతంగా పనులు చేయడానికి, వారిలో ఓర్పు దృాఎఢత్వం మరియు కండరాల స్థాయి ని పెంచడానికి, మరియు లెఫ్ట్ అండ్ రైట్ బ్రెయిన్ సమతుల్య స్థితి లో ఉంచి బాగా పని చేయడానికి ఈ సెషన్స్ తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వండో అస్సోసియేషన్ శిక్షకులు అకిరణ్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తైక్వండో అంటే టె అంటే పాదం, క్వాన్ అంటే పిడికిలి, డో అంటే మార్గం లేక క్రమశిక్షణ అని, సరైన విధానం లో శరీర భాగాలని ఉపయోగించుకుంటు పోరాటాలను నియంత్రించడానికి, శాంతిని కాపాడుకోడానికి తైక్వండో దోహదపడుతుందని అన్నారు. ఆతర్వాత విద్యార్థులు వివిధ తైక్వండో విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో తల్లితండ్రులు వెంకట రెడ్డి,సుజాత, గోవిందరెడ్డి,మమత, ఉదయ్, అర్చన, సుమ, శ్రీ లక్ష్మి, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. ఉప్పల్ నియోజకవర్గంలోని మహిళల జీవనోపాది కోసం తన సంపూర్ణ సహాయ సహకారం ఎప్పుడు ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. మీర్పేట్ హెచ్బి కాలనీ డివిజన్ పరిదిలోని కలర్స్ పంక్షన్హాల్లో చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కుట్టు మిషన్లను హెచ్బి కాలనీ డివిజన్ కార్పోరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, ట్రస్టు ప్రతినిదులతో కలసి ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా, వైద్యం, వంటి అన్ని రంగాల్లో తమ సహాయసహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు బద్రొద్దిన్, ట్రస్టు ప్రతినిదులు అప్సర్, రెహమాన్, కాప్రాడివిజన్ బిఅర్ఎస్ అధ్యక్షుడు సుడుగు మహేందర్రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది నిజమైన ప్రజా పాలన : పి.వి.రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : ప్రగతి పథం..సకలజనహితంనిజమైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవి శేఖర్రెడ్డి అన్నారు.ఇందిరమ్మ రాజ్యంక లో, రేవంత్ రెడ్డిసారథ్యం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500లకు గ్యాస్ పంపిణీ,రేషన్కార్డ్ ఉన్నవారికి 10 లక్షల ఆరోగ్య భీమా,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ సుమారు రెండున్నర నెలలలో నాలుగు పథకాలు అమలు చేస్తున్న సందర్భముగా డాక్టర్ రవిశేఖర్ రెడ్డి సియం రేవంత్ రెడ్డిని ఆదివారం జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకముగా కలసి ఘనంగా సన్మానించారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072